
# సింగిల్ పేజీ కథలు

## పెరటిచెట్టు



భానుమతిగార ేచే కామెర్లు తగ్గించి, ప్రాణాలు నిలబెట్టగల వా గల చేయి అని ప్రతీతి. ఈ విషయం చుట్టుపక్క ) ఊళ్ళకి కూడా పాకిపో యింది. ఆహా అలాగా ఆవిడేమిస్తారు అంటే ఏమో వాళ్ళ పెరట్లో వె క్కల్లోంచే ఏవో కొన్ని తీసి వాటితో రసం తీసి ఇ స్తారు అని ఒకరంటారు. ఏది ఎలా వున్నా ఎవరేమ ుకున్నా భానుమతిగారి చ్చిన మందు మూడు డోసులు తీసుకుంటే ఎలాటి కామెర్లయినా తగ్గి ఆరోగ్యవంతులవుతారని ప్రసిద్ధి.

''ఏరా వాసూ ఆఫీస కి వెళ్తున్నావా'' అంది భానుమతి వాళ్ళ గారాల కొ డుకు వాసుని.

''ఏం అలా అడ గుతున్నావు ఆఫీసు సెలవా?'' అన్నారు వాసు తండ్రి మూర్తిగారు.

''వాసుకి నలతగా ఉం టండీ'' అంది భాను మతి.

''అందరికీ వైద్యం చేసే డాక్టరువి నువ్వుం డగా వాడికి అనారోగ్యమేమిటి, వాడిని కూడా చూసి మందివ్వచ్చుగా'' అన్నారు మూర్తిగారు.

''అమ్మో నాన్నగారూ వద్దండీ, నా బాధ నేను పడ్తాను. సాయంత్రం డాక్టరు దగ్గరకి వెళ్తాను'' అన్నాడు వాసు. తల్లి ఇచ్చే మందు అంటే ఎందుకో అంత నమ్మకం లేదు వాసుకి. "హైా మందివ్వడ మంటే ఏదో ఆకుపసరు తీస్తే అది మందవు తుందా? ఏ డాక్టరు చదివిందని!

నమ్మకం లేని వాళ్ళనెందుకు బాధపెట్టడం తన కెందుకు అనుకుని వంట పనిలో నిమగ్నమైంది భానుమతి.

సాయంత్రం ఆఫీసు నుండి వస్తూనే వారం రోజులపాటు ఎక్కిన మంచం దిగ లేదు వాసు. డాక్టరు మందు ఇస్తూనే ఉన్నారు. టెస్టు చేసి కామెర్లు అన్నారు. అన్ని మందులూ డాక్టరుగారిచ్చి నవి తీసుకుంటూనే ఉన్నాడు. డాక్టరు చెప్పినట్లు తూ.చ. తప్పకుండా చేస్తూనే ఉన్నాడు. పచ్చకామెర్లు ఫుల్లుగా తగ్గనూ లేదు, మనిషీ నీరసించి పోతున్నాడు. వాసు ఫ్రెండ్స్ మా టానికి వచ్చి .''మీ అమ్మగారి మందు కూడా వాడరా. అందరూ తీసుకుని తగ్గిందనుకుంటున్నారుగా'' అన్నారు.

''మా అమ్మ ఏమైనా డాక్టరా ఏమిటి నాకా పసరు వైద్యాలు నమ్మకం లేదురా'' అంటూన్న వాసు మాటలకి, మూర్ఖత్వానికి మనసులో బాధప డింది. 'అయినా నమ్మకం లేని వాడికి బలవంతాన ఇవ్వలేదు. తానేం చేయగలదు చిన్నపిల్లవాడు కాదు గదా గురి కూడా వుండాలి. పోనీ ఏ మందు తీసు కున్నా త్వరగా నయమైతే చాలు' అను కుంది ఆ తల్లి మనసు.

ఇంతలో పనిమనిషి రాములమ్మ వాళ్ళబ్బాయికి కామెర్లేమోనని పిల్ల వాడ్ని తీసుకువచ్చి భానుమతిగారికి చూపించి, పసరు మందు తీసుకోటా నికి వచ్చింది.

మజ్జిగతో కలిపిచ్చిన పసరు మందును చూసి

''మీ చేయి మంచిదమ్మా మీరే తాగించండమ్మా'' అంటూ ఆవిడ చేతే అబ్బాయికి తాగించింది.

మూడుసార్లు వచ్చి పిల్లవాడికి మందు తాగించింది రాములమ్మ ఎంతో నమ్మకంగా.

వారానికల్లా రాములమ్మ కొడుక్కి బాగా తగ్గి ఆడుకుంటున్నాడు.

వాసుకి మాత్రం తగ్గనే లేదు. పెట్టిన శెలవులన్నీ అయ్యేయి. రోజు రోజుకీ మనిషి నీరసించిపోతున్నాడు. భానుమతిగారికి, మూర్తిగారికి మనసు బాధపడ్డం తప్ప ప్రయోజనం లేకుండా ఉంది.

''అందరికీ మీ చేత్తో పసరు మందేసి తగ్గిస్తున్నారు. తమ అబ్బాయి గారికి కూడా ఇవ్వండమ్మా మీ చేత్తో. ఇట్టే తగ్గద్ది'' అంది రాములమ్మ.

''అబ్బాయి డాక్టరు మందు వాడు తున్నాడు. నా మందు, పసరు అంటే వాడికి నమ్మకం లేదు. మెల్లగా తగ్గుతుందిలే'' అంటూ చిన్నబుచ్చుకున్న భానుమతి మాటలకు-

''డాక్టరుగారిస్తే నేటమ్మా, మీ చేత్తో ఎంతమం దికిచ్చేరు, మీ చేయి చల్లని చేయమ్మ, బలవంతాన ఏసేయండి. అయినా పెరటిచెట్టు మందుకి పనికి రాదంటారు ఇదేనేమోనమ్మా, లేకపోతే ఏంటి మీ మందు ఊరందరికీ పనిచేత్తోంటే అబ్బాయిగారికి నమ్మకం లేకపోటమేంటి, మందేస్కోక పోటు

మేంటి'' అంటూ గిన్నెలు త ముతూ మాట్లాడు తోన్న మాటలు వింటూన్న వాసుకి బోధివృక్షం క్రింద బుద్ధుడికి జ్ఞానోదయ నట్లయింది.


నిజమే పెరటిచెట్టు అని హసన కాబట్టే పదిరో జులైనా తగ్గలేదు. అమ్మ ద ర మందు తీసుకు మంటే తమ ఆఫీసుకి శలవు ట్టే మంచమెక్కే పరి స్థితే ఉండకపోనేమో! అమ్మ ఇచ్చిన మందులతో వారంలో రాములమ్మ కొడుక హాయిగా తగ్గి ఆడు కుంటున్నాడు. తను అమ్మ పెరటి మొక్కలనీ చేసిన నిర్లక్ష్యానికి చెంపలేసుక ని బుద్ధిగా తల్లి దగ్గర కొచ్చి ''అమ్మా నాకు ఇయ్యమ్మా పసరు'' అంటూన్న కొడుకుని చూసి ఆశ్చర్యంతో ''అలా గేరా ఇపుడే ఇస్తా ఉండు'' అంటూ పెరట్లో మొక్క లలో ఏవేవో తీసి వాటి రసం పిండి మజ్జిగ కలిపి ఇచ్చింది కొడుక్కి.

''నీ చేత్తోనే పట్టించమ్మా'' అంటూన్న కొడు కుని మార్పుకి కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ మందు పట్టించింది భానుమతి.

వేసుకున్నదే తడవుగా నెమ్మది నెమ్మదిగా తగ్గుతూ పదిరోజులకి పూర్తిగా తగ్గి ఆరోగ్యం కుదుటపడింది.

తేలికపడ్డ మనసు, ఆరోగ్యం కుదుట పడ్డంతో వచ్చిన ఆనందంతో ఆఫీసుకెళ్తూ మనసులో అను కున్నాడు వాసు. 'ఆకు పసరని పెరటి చెట్లని నిర్లక్ష్యం చేయడం, పైగా ఏం చదువుకుందని పసరి స్తోందని తల్లిని హేళన చేయడం తన తెలివితక్కు వకి నిదర్శనం' అనుకుని ఆప్యాయంగా మందిచ్చి తనని క్షమించిన తల్లికి మనసులోనే కృతజ్ఞతలం దించుకున్నాడు వాసు.

**-జి.ఎస్. ప్రభావతి** (హైదరాబాద్)



# ఆలోచన

కారు పార్క్ చేసి బీచ్ వైపు అడుగులేస్తున్న నేను ''సార్... సార్'' అన్న పిలుపునకు తిరిగి చూసాను.

చింకి నిక్కరు, బనీన్లతో చేతిలో ఓ పాత గుడ్డతో దర్శనమిచ్చాడు ఓ కుర్రాడు.

''సార్ సార్ పొద్దుటి నుండీ ఏమీ తినలేదు సార్. మీరైనా మీ కారు తుడిపించుకోండి సార్ ..'' వేడుకున్నాడు.

కారుకేసి ఓసారి దృష్టి సారించాను. ఏమంత దుమ్ము కొట్టు కుని లేదు. ప్రొద్దున్నే తుడిపించాను. అవసరం లేదని వాడితో చెప్పి ముందుకు సాగాను. వదుస్తున్నానన్నమాటే గానీ నా ఆలోచనలు ఇందాక చూసిన ఆ కుర్రాడి చుట్టూ పరిభ్ర మించసాగాయి.

ఉదయం నుంచీ ఏమీ తినలేదంటున్నా డు కదా అని వాడిచేత కారు తుడిపించి ఎంతో కొంత ఇస్తే బాగుండే దేమో! అయినా వాలాం టి వాళ్ళు ఇలా జాలిపడ బట్టే ఈ పిల్లలిలా చదు వుకోకుండా జులాయిగా తిరుగుతూ, ఏదో క మిషతో పని చేసినట్లు న స్తూ డబ్బులు వసూలు చేసి కులాసా జీవితం గడ ప్రుతున్నారు. మరో వైపు ప్రభుత్వం, బీద పిల్లల విద్యకోసం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు బూడి లో పోసిన పన్నీరవుతు న్నాయి.

''సార్... సార్'' అ పిలుపునకు మరోసారి ఈ లోకంలోకి వచ్చాను. ఆ పిల్లాడు నా వెనకే వస్తు న్నాడన్నమాట. నేను గమనించనే లేదు.

''అక్కరలేదని చెప్తుంటే నీక్కాదూ... అసల యినా ఇంటి పట్టునుండి చదువుకోకుండా ఎందు కురా నీకీ పనులు?'' ఒక్క కసురు కసిరాను. ఆ కుర్రాడు మొహం ఇంత చేసుకుని వెళ్ళిపోయాడు. ఇలా ప్రతీ ఒక్కరూ ఇలా ఉంటేనేగానీ వీళ్ళకి బుద్ధి రాదు. నన్ను నేను అభినందించుకున్నాను.

బీచ్‌లో కాసేపు సముద్రపుటలలను పరికిస్తూ కూర్చుని లేచి ఇంటి దారి పట్టాను. ఇంతలో దూరంగా ఓ గుంపు కనపడింది. అందరూ చాలా ఆవేశంగా ఉన్నారు. సహజమైన క్యూరియాసి టీతో నేనూ అటుకేసి అడుగులేసాను. దగ్గరకెళ్ళి ఒకాయనని అడిగాను సంగతేంటని. ''ఓ పిల్లవా డండీ, ఈయన పర్సు కొట్టేశాడండీ, అదృష్టం బాగుండబట్టే వాడ్ని పట్టుకున్నాం'' అన్నాడు.

ఎవరా అని గుంపులోకి తొంగి చూశా.

అంతే... ఒక్కసారి ఉలిక్కిపడ్డాను. వాడు ఎవరో కాదు. ఇందాక నా కారు తుడుస్తానన్న కుర్రాడే.

నా మనసు చివుక్కుమంది. ఇందాక నేను కారు తుడిపించు కునుంటే అతను ఈ పనికి తలపడి ఉండే వాడు కాదని నా మనసు పదే పదే చెప్ప సాగింది.

ఆ పిల్లవాడి వైపు చూసాను.

ఆ కళ్ళల్లో భావాలు ఎన్నెన్నో!

ఈ లోకంపోకడ గురించి నన్ను నిలదీసి ప్రశ్నిస్తున్నట్లున్నాయి వాడి చూపులు.

పని చేసుకుని బ్రతుకుదామంటే పని దొరకదు. అలా అని అడుక్కుతింటే హర్షించదీ సమాజం. దొంగతనం చేస్తే అసలే ఒప్పదు. మరి మనుగడ సాగించటం అంటే ఏం చేయాలి? ఇదే ప్రశ్న ఆ కుర్రవాడి కళ్ళల్లో ప్రతి ఫలించింది. ఈ ప్రశ్నకు జవాబు తెలిస్తే బహుశా ఈ ప్రపంచంలో ముష్టివాళ్ళు, దొంగలూ ఉండి ఉండే వారు కాదేమో!

**-మాధవపెద్ది ఉష** (హైదరాబాద్)